
ప్రజాశక్తి
శనివారం 12 అక్టోబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు




విజయానికి ప్రతీక విజయదశమి


కలెక్టర్ ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు
విజయదశమి అంటే విజయానికి ప్రతీక అని, జిల్లా ప్రజలందరికి ఈ పండుగ సరికొత్త విజయాలు అందించాలని కలెక్టర్ ఆనంద్ ఆకాంక్షించారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కలెక్టర్ ఒక ప్రకటనలో ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు చేరేవేస్తూ, అన్ని రంగాల్లో జిల్లాను ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమని, కష్టపడి పనిచేస్తే ఫలితాలు కూడా మంచిగా ఉంటాయన్నారు. ప్రజలందరూ ఈ స్ఫూర్తితో జీవితంలో ముందుకు సాగాలన్నారు. అమ్మవారి ఆశీస్సులు జిల్లా ప్రజపై పుష్కలంగా ఉండి అందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు జాయింట్ కలెక్టర్ కార్తీక్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

మద్యం షాపులకు భారీగా దరఖాస్తులు..!

రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం షాపుల కోసం 2024-26 సంవత్సరానికి సంబంధించిన టెండర్లకు దరఖాస్తుల ప్రక్రియ ముగిసింది. జిల్లా వ్యాపితంగా 182 షాపులకు శుక్రవారం సాయంత్రం 7 గంటల వరకు 3,800 దరఖాస్తులొచ్చాయి. ఇందులో ఒక్కో షాపు కోసం 15 నుంచి 38 దరఖాస్తులు వేశారు. నేడు, రేపు దరఖాస్తుల పరిశీలన జరుగుతుంది. 14న కస్తూర్బా కళాక్షేత్రంలో డ్రా తీయనున్నారు. అదే రోజు కేటాయింపులు జరుగుతాయి. దరఖాస్తులు అమ్మకం ద్వారా ప్రభుత్వానికి రూ.76 కోట్లు ఆదాయం వచ్చింది. ఇప్పుడు షాపుల కోసం అధికారపార్టీ నేతలు కసరత్తులు చేస్తున్నారు. ఎవరికి వచ్చినా భాగాలు వేసుకునేలా చూస్తున్నారు. ప్రభుత్వం ఈనెల 9వతేదీ వరకే దరఖాస్తులు తీసుకునేలా తొలుత నిర్ణయం తీసుకున్నారు. సమయం 11వ తేదీ వరకు పెంచడంతో ప్రభుత్వానికి భారీగా ఆదాయం వచ్చింది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి


వైన్ షాపు (ఫైల్ ఫోటో)

- 182 షాపులకు 3,800 దాఖలు
- నేడు నామినేషన్లకు పరిశీలన
- ప్రభుత్వానికి రూ.76 కోట్లు ఆదాయం
- 14న షాపులకు డ్రా, కేటాయింపులు

రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం షాపుల కోసం చేసిన పాలసీ తొలి దశ పూర్తి చేసింది. జిల్లా వ్యాపితంగా 182 షాపుల కోసం జిల్లా వ్యాపితంగా భారీగా దరఖాస్తులు వేశారు. ఒక్కో దరఖాస్తు రూ.2 లక్షలు చెల్లించారు.శుక్రవారం సాయంత్రం 7 గంటల వరకు జిల్లా వ్యాపితంగా 3,800 దరఖాస్తులొచ్చాయి. దీని ద్వారా ప్రభుత్వానికి రూ. 76 కోట్లు ఆదాయం వచ్చింది. 2024- 26 సంవత్సరానికి సంబంధించి రెండేళ్ల పాటువుంటాయి. నెల్లూరు నగరంలో 10 షాపులు కేటాయించారు. ఇందులో ఒక్కో షాపుకు 21 నుంచి 27 మంది దరఖాస్తులు వేశారు. షాప్ నెంబర్ 175లో 38, 176లో 34, 162లో 36, 164లో 31, 155 లో 35 భారీగా దరఖాస్తులు చేశారు. ఒక్క నెల్లూరు నగరంలోనే సు మారు 10 షాపులకు సుమారు 250 మంది దరఖాస్తు చేశారు. ఇందులో వంద మంది టిడిపినేతలే కావడం విశేషం. డ్రా పద్ధతిలో షాపులు కేటాయిస్తుండడంతో కనీసం 4 నుంచి 6 షాపులు టిడిపి నేతలకు వస్తాయని ఆశపడుతున్నారు. ఇదే జరిగితే టిడిపి నాయకులు మంత్రి నారాయణ అందరికీ సర్దుబాటు చేస్తారని తెలుస్తోంది. షాపులు దక్కించుకున్న వారు ప్రభుత్వానికి ఒక్కో ఏడాది రూ.55 లక్షల నుంచి రూ.93.50 లక్షల వరకు చెల్లించాల్సి ఉంటుంది. ఇది ప్రభుత్వానికి వచ్చే ఆదాయం. ఎక్కువ మంది మద్యం బాబులను తయారు చేయడం ద్వారా షాపు యజమానులకు, ప్రభుత్వానికి ఆదాయం పెంచాలని ప్రభుత్వం చూస్తుంది.

182 షాపులు..3,800 దరఖాస్తులు..!

రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపుల కోసం అధికార పార్టీ నేతలు, మద్యం వ్యాపారులు భారీగా నామినేషన్లు దాఖలు చేశారు. కేవలం 182 షాపుల కోసం భారీగా 3,800 దరఖాస్తులొచ్చాయి. ఒక్కో షాపు కోసం 15 నుంచి 38 వరకు దరఖాస్తులు చేశారు. నెల్లూరు నగరంలోనే 250 దరఖాస్తులు చేశారు. జిల్లా వ్యాపితంగా 3500 వరకు దరఖాస్తులు చేశారు. ఇది కాకుండా రెండేళ్లలో ప్రభుత్వా నికి భారీగా షాపు యజమానులు చెల్లించాల్సి ఉంటుంది. నెల్లూరు నగరంలో 2024-25లో 85 లక్షలు, 2025-26లో రూ. 93.50 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. నెల్లూరు రూరల్లో తొలి ఏడాది రూ. 55 లక్షలు, రెండో ఏడాది రూ.60.50 లక్షలు చెల్లించాలి. వెంకటాచలంలో తొలి ఏడాది రూ.65 లక్షలు, రెండో ఏడాది రూ. 71.50 లక్షలు, మనుబోలు, జలదంకి, బోగోలు, అల్లూరు, కొడవలూరు, విడవలూరు, బుచ్చి, సంగం, దుత్తలూరు, మర్రి పాడు, వింజమూరు, కలిగిరి, వెలి పాడు, కొండాపురం, కలువాయి, చేజర్ల, సైదాపురం, లింగసముద్రం, గుడ్లూరు, వలేటి వారిపాలెం, ఆత్మకూరు, మండలాల్లో తొలి ఏడాది రూ.55 లక్షలు, రెండో ఏడాది రూ.60.50 లక్షలు చెల్లించాలి. కావలి మున్సిపాలిటీ, కావలి రూరల్ లో తొలి ఏడాది రూ.65 లక్షలు, రెండో ఏడాది రూ.71.50 లక్షలు చెల్లించాలి. కోవూరులో తొలి ఏడాది రూ.85 లక్షలు, రెండో ఏడాది రూ.93.50 లక్షలు చెల్లించాలి. ప్రభుత్వానికి మద్యం ద్వార ఆదాయం రానుంది. నేడు దరఖాస్తులు పరిశీలన చేయనున్నారు. 14న ఉదయం కస్తూర్బా కళాక్షేత్రంలో డ్రా తీయనున్నారు. అనంతరం షాపులు కేటాయిస్తారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా విజయదశమి (దసరా) సందర్భంగా శుక్రవారం శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, దసరా దాతలందరి సహకారంతో కందుకూరు పట్టణం వీధుల్లో తిరుగుతూ ఉండే యాచకులకు ,నిరాశ్రయులకు మధ్యాహ్నం భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. సుందరయ్య నగర్ లో ఉన్న ఆడ పిల్లలకి నూతన వస్త్రాలు,స్వీట్లు పంపిణీ చేశారు. సందర్భంగా గోనుగుంట వేణుగోపాలరావు మాట్లాడుతూ రవ్వా శ్రీనివాసులు సేవ చేయాలనే ఉద్దేశంతో వృత్తి వ్యాపారాల్లో బిజీగా ఉన్నా కూడా అకలితో ఉన్న వారి వద్దకే ఆహారాన్ని అందిస్తూ, పర్వదినాల్లో పేద పిల్లలు కూడా నూతన వస్త్రాలు ధరించి సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రతి పండుగకు నూతన వస్త్రాలు అందజేయడం మంచి పుణ్య కార్యక్రమం అన్నారు. కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు,చీదెళ్ల కష్ణ,ఇన్నమూరి శ్రీనివాసులు, కోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు


దుస్తులు, భోజన ప్యాకెట్లు అందజేస్తున్న దృశ్యం

చిన్నారులకు సామూహిక అక్షరభ్యాసం

ప్రజాశక్తి -ఉలవపాడు: మండలంలోని కరేడు గ్రామంలో దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి శ్రీ సరస్వతి దేవి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. శుక్రవారం సరస్వతి సన్నిధిలో చిన్నారులకు సామూహిక అక్షరభ్యాసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది చిన్నారులు అక్షరాభ్యాసం చేయించారు.

మెగా వినియోగ దారుల సదస్సు

ప్రజాశక్తి-గుడ్లూరు : 18 నుంచి 28 సంవత్సరాలు లోపు విద్యార్థులకు 50 శాతం రాయితీతో విద్యా పథకం ద్వారా రుణాలు పొందవచ్చునని మేనేజర్ ఎన్ నాగరాజు అన్నారు. గుడ్లూరు బ్రాంచ్ కెనరా బ్యాంకులో మెగా వినియోగదారుల సదస్సు శుక్రవారం జరిగింది. నూతనంగా ప్రవేశపెట్టిన ఏంజెల్ బ్యాంక్ అకౌంట్ ద్వారా మహిళలకి 26 లక్షల పొందే ప్రమాద బీమా పథకం సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ అధికారులు అన్నారు. క్యాన్సర్ కేర్ పథకం కింద పది లక్షల రూపాయలు పొందవచ్చు అన్నారు. జి అనురాధ ఎం రమణ బాబు, మాల్యాద్రి, ఎస్ రమేష్, బి దామోదర చారి, క్యాషియర్ హేమ చందు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యను కార్పొరేట్లకు తాకట్టు పెట్టడం సరికాదు

ప్రజాశక్తి-నెల్లూరు
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు నీట్, ఐఐటి ఉచితంగా శిక్షణను నారాయణ విద్యాసంస్థ ద్వారా ఇచ్చేందుకు రాష్ట్ర ఇంటర్ బోర్డు అనుమతి ఇవ్వడం విడ్డూరంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి నిర్ణయం తీసుకోవడాన్ని ఆలోచన చేస్తే ప్రభుత్వ విద్యను కార్పొరేట్‌కు తాకట్టు పెట్టినట్లుగా ఉందని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక రామచంద్రారెడ్డి భవన్ లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మెండా శ్రీహర్ష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న విధానాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పూర్తిగా వ్యతిరేకిస్తు ందన్నారు. నారాయణ విద్యాసంస్థల్లో శిక్షణ ఇవ్వడం అంటే ఇంటర్ బోర్డును ప్రయివేటు పరం చేయడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంలా తాము భావిస్తున్నామన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా విద్యార్థుల భవిష్యత్తుపై బాధ్యత ఉంటే వానిపై ప్రేమ ఉంటే జిల్లాలో ఏదొక ప్రభుత్వ కాలేజీలో సెంటర్ ఏర్పాటు చేసి నిష్ణాతులైనటు వంటి ప్రభుత్వ లెక్చరర్లతో నీట్, ఐఐటి కోచింగ్ ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరిస్థితి దారుణంగా ఉందన్నారు. గతంలో మధ్యాహ్న భోజన పథకం ఉన్నప్పుడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాదాపు 1000 నుంచి 1500 మంది పైన విద్యార్థులు ఉండేవాళ్లన్నారు. ప్రభుత్వం ఎప్పుడైతే మధ్యాహ్నం భోజన పథకం తీసేశాక జిల్లాలో నియోజకవర్గాల్లో దూర ప్రాంతాల నుంచి కాలేజీకి వచ్చే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందన్నారు. ఆ సంఖ్య ప్రస్తుతం 300 నుంచి 400 వరకు సంఖ్య పడిపోయిందన్నారు. రాష్ట్రంలో ఓట్లు కోసం ఓటర్ల కోసం ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీ ప్రకారం రూ.5లకే నాణ్యమైన భోజనం పేరుతో అన్న క్యాంటీన్లు ఈ సంవత్సర కాలంలో ఏర్పాటు చేసి భోజనం పెట్టడం సంతోషకరమే అయినప్పటికీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల పట్ల ఎందుకు ప్రభుత్వం అంత మొండిగా వ్యవహరిస్తుం దన్నారు. ఐఐటి , నీట్ కోచింగ్‌ను కార్పొరేట్ విద్యాసంస్థలైనటువంటి నారాయణకి అప్పగించే ప్రయత్నం ఉందో దీన్ని విరమించు కోవాలన్నారు. అదే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మిడ్ డే మీల్స్ పథకాన్ని ప్రవేశపెట్టా లని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుం దన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చరణ్, నాయకులు మధు, సురేంద్ర పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

భక్త జనసంద్రంతో కిక్కిరిసిన ఆలయం

ప్రజాశక్తి -నెల్లూరు :జిల్లా చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో రావణ దహన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య27 ప్రముఖ పుణ్యక్షేత్రాల నుంచి వచ్చిన జలాలతో డ్రోన్ల ద్వారా వేలాది మంది భక్తులకు సంప్రోక్షణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి బాణం వదిలి రావణాసురుని దహనం చేశారు. కార్యక్రమంలో ముందుగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే సంవత్సరం రాజరాజేశ్వరి అమ్మవారి ఆశీస్సులు, మీ అందరి ఆశీస్సులతో ఇంకా ఘనంగా పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపడతానని భక్తులకు హామీ ఇచ్చారు.



విద్యుత్ శాఖ అతిథి గృహం ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు: రూరల్ నియోజకవర్గం పరిధిలోని విద్యుత్ భవన్ సమీపంలో విద్యుత్ శాఖ అతిథి గృహాన్ని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ అత్యాధునిక వసతులతో అతిథి గృహం నిర్మించడం అభినందనీయమన్నారు. గృహాలు నిర్మించడం చాలు సులభమని, వాటి నిర్వహణ చాలా కష్టంగా ఉంటుందన్నారు. నిర్వహణ జాగ్రత్తగా ఉంటే పదికాలాల పాటు అతిథి గృహం చెక్కుచెదరదన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి , పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, స్థానిక కార్పొరేటర్ భీమినేని మురహరి, గడ్డం విజయ్ కుమార్, టీడీపీ నాయ కులు ఉప్పు భాస్కర్, రమణయ్య నాయుడు, రాంప్రసాద్, అరవింద్, భరత్, సుబ్బరాజు, ప్రణీత్, తరుణ్, జనసేన నాయకులు బిల్లా ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి


అద్భుత పథకం సుకన్య సమృద్ధి యోజన..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఆడపిల్లల సంరక్షణలో అద్భుతమైంది సుకన్య సమృద్ధి యోజన (ఎస్.ఎస్.వై) పథకమని నెల్లూరు ఈస్ట్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనివాసులు పేర్కొన్నారు. పోస్టల్ శాఖ అమలు చేస్తున్న వివిధ పథకాలు, ఖాతాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు శుక్రవా రం ఆ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు జరిగాయి. "జనం లోకి మనం" కార్యక్రమంలో భాగంగా చేపట్టి న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. ఆడపిల్లల సంరక్షణ కోసం పోస్టల్ శాఖ అమలు చేస్తున్న సు కన్య సమృద్ధి ఖాతా, మహిళా సమ్మాన్ ఖాతాలు అత్యంత అద్భుతమైన పథకాలని తెలిపారు. 2015లో ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సుకన్య సమృద్ధి యోజన పథకం ప్రారంభమైందని తెలిపారు. పోస్టల్ శాఖ అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సౌత్ ఆములూరు మాజీ వైస్ సర్పంచ్ గోపాలయ్య సూచించారు. కార్యక్రమంలో మెయిన్ ఓవర్సీస్ ఆర్. రఘురామరాజు, బ్రాంచ్, అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్లు, పాల్గొన్నారు.




పంపింగ్ స్టేషన్ పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు: భారీ వర్షం ఈదురు గాలులకు ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్న పొదలకూరు మండలం, మహమ్మదాపురంలోని తాగునీటి సరఫరా కేంద్రాన్ని మంత్రి నారాయణ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. మెగా వాటర్ ప్లాంట్ మొత్తాన్ని కలియతిరిగి దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మోటార్ల రిపేరు గురించి పబ్లిక్ హెల్త్ ఎస్ఇ మోహన్‌ను వివరాలడిగారు. అక్కడి నుంచే మెగా ప్రాజెక్టు డైరెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి పని తీరు మార్చుకోవాలంటూ హెచ్చరించి, యుద్ధ ప్రాతిపదికన రిపేర్లు పూర్తిచేసి నెల్లూరు నగరానికి వెంటనే మంచినీరు అందించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నగర ప్రజలకు తాగునీటిని అందించే మహమ్మదాపురం పంపింగ్ స్టేషన్ కు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఇ మోహన్, మెగా వాటర్ ప్రాజెక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి నారాయణ

రొమ్ము కేన్సర్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రతి మహిళా రొమ్ము కేన్సర్‌పై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, స్వీయ తనిఖీ చేసుకోవడం ఎంతో అవసరమని, క్రమం తప్పకుండా ప్రతి ఆర్నెల్లకోసారి వైద్య ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల వైద్యురాలు పి.జి.ఎస్.ఆర్. ప్రియ పేర్కొన్నారు. మెడికవర్ వైద్యశాలలో రొమ్ము కేన్సర్ మాసోత్సవాలను పురస్కరించుకొని మహిళలకు కేన్సర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లక్షణాలు, నియంత్రణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ప్రారంభదశలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కలిగే అనర్థాలు, ఆహారపు అలవాట్లను వివరించారు. ముఖ్యంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రొమ్ము కేన్సర్ కేసులు పెరుగుతున్నాయన్నారు. భారతదేశంలో సగటున 28 మంది మహిళల్లో ఒకరికి వారి జీవితకాలంలో రొమ్ము కేన్సర్ భారిన పడుతున్నారన్నారు. డిజిటల్ యుగంలో జీవనశైలిలో వేగవంతమైన మార్పుల కారణంగా, భారతదేశంలో రొమ్ము కేన్సర్ ఘటనలు పెరుగుతున్నాయి. ఆర్నెల్లకోసారి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, క్రమం తప్పకుండా స్వీయ తనిఖీ చేసుకోవడం అవసర మన్నారు. శారీరకంగా చురుగ్గా ఉండండి. వారంలో ఎక్కువ రోజులు కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం ఆరోగ్యకరమన్నారు.



రాళ్లపాడు ప్రాజెక్టులోకి సోమశిల నీరు

ప్రజాశక్తి-లింగసముద్రం: రాళ్లపాడు ప్రాజెక్టుకు సోమశిల ప్రాజెక్టు నుంచి తరలొస్తున్న గంగమ్మకు పాడిపంటల సమృద్ధిగా పండాలి అంటూ శుక్రవారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పసుపు, కుంకుమ, పూలు,చీర సమర్పించారు.కొబ్బరికాయ కొట్టి మంగళ హారతి ఇచ్చి స్వాగతం పలికారు. కందుకూరు ప్రాంతానికి సోమశిల ప్రాజెక్టు నుంచి రావాల్సిన నీటిని సోమశిల ఉత్తర కాలువ ద్వారా విడుదల చేశారు.ఆ నీరు మర్రిపాడు, అనంతసాగరం, ఆత్మకూరు, ఏఎస్ పేట, కలిగిరి, కొండాపురం మీదుగా రాళ్లపాడు ప్రాజెక్టుకు చేరుకుంది.ఈ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్థానిక మండల నాయకులు, రైతులతో కలిసి ఉత్తర కాలువ ద్వారా నీరు ప్రవహిస్తున్న ప్రాంతంలో అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి పెన్నమ్మకు మంగళహారతి ఇచ్చారు. నీరు నిరంతరాయంగా సరఫరా జరిగి నియోజకవర్గం పాడిపంటలతో సస్యశ్యామలం చేయాలని వేడుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలను నాశనం చేశారని, ముఖ్యంగా నీటిపారుదల శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ప్రస్తుతం ఉమ్మడి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలతో ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా మంత్రి పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డిల సహకారంతో జిల్లాలోని సోమశిల ప్రాజెక్టు నుంచి మన రాళ్లపాడు రిజర్వాయర్ రావాల్సిన 1.5 టిఎంసి నీటిని విడుదల చేయడానికి కృషి చేశారని తెలిపారు.రాళ్లపాడు ప్రాజెక్టు కాలువ మరమ్మతులకు,గేట్లు నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం 35 లక్షల రూపాయలు విడుదల చేశారని తెలిపారు . కాలువలలో పూడికలు తొలగించి నీరు చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం అక్కడినుంచి కొండాపురం మండలం, జిర్రావారిపాలెం వద్ద సోమశిల ఉత్తర కాలవ నుంచి రాళ్లపాడు ప్రాజెక్టుకు నీరు ప్రవహించే కాలువను పరిశీలించారు. అక్కడక్కడ నెలకొన్న సమస్యలను గుర్తించారు. చిన్నపాటి బ్రిడ్జిలు ఏర్పాటు చేయడం ద్వారా నీటి పారుదలకు ఇబ్బందులు లేకుండా త్వరితగతిన రాళ్లపాడు రిజర్వాయర్‌కు చేరే విధంగా కృషి చేస్తానని ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తో మాట్లాడి ఇద్దరం కలిసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నాయకులు బొల్లినేని రమణయ్య, మద్దెల రామారావు, ఆడపా రంగయ్య, షేక్ నాయబ్ రసూల్, గొర్రెపాటి సాంబయ్య, సోంపల్లి మనోహర్, అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.


ప్రాజెక్టు వద్ద పూజలు చేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

శ్రీ మహిషాసుర మర్ధిని అవతారంలో దుర్గామాత

ప్రజాశక్తి-కందుకూరు: కోవూరు రోడ్డులోని శ్రీ దుర్గా మాత ఆలయంలో శుక్రవారం మహర్నవమి సందర్భంగా అమ్మవారు భక్తులకు శ్రీ మహిషాసుర మర్దిని అవతారంలో దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు కోవూరు మాధవరావు అమ్మవారిని మహిషాసుర మర్దిని రూపంలో కన్నుల పండుగగా అలంకరించి అమ్మవారికి అష్టోత్తరం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చల్లా మధుసూదన్ రావు భార్య రమాదేవి వారి కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా అమ్మవారి సేవలో పాల్గొన్నారు. యడ్ల మాధవరెడ్డి భార్య సుధీర వారి కుటుంబ సభ్యులు భక్తులకు అన్న ప్రసాద వినియోగం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని పొంగళ్లు నైవేద్యంగా సమర్పించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాద, అన్నప్రసాద వినియోగం జరిగింది.



అదాని పోర్టులో వాహన పూజ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఆదాని కృష్ణపట్నం పోర్ట్ లో శుక్రవారం ఘనంగా వాహనాలకు పూజలు నిర్వహించారు. దుర్గాష్టమి సందర్భంగా అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ ఆధ్వర్యంలో కృష్ణపట్నం పోర్టు పరిపాలన భవన ప్రాంగణంలో వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.కార్యక్ర మంలో పోర్ట్ వాహన ఇన్‌ఛార్జ్ గోపికృష్ణ, పుచ్చలపల్లి శ్రీనివాసులు, జి.రాజేష్ యాదవ్, పాల్గొన్నారు.


ఎంఎల్ఎ ఇంటూరి
మాజీ ఎంఎల్ఎ మహిధర్‌రెడ్డి
మాజీ ఎంఎల్ఎ మధుసూదన్ యాదవ్
ఇంటూరి రాజేష్

విజయ దశమి శుభాకాంక్షలు

పజాశక్తి-కందుకూరు
కందుకూరు నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు విజయ దశమి శుభాకాంక్షలు తెలియజే శారు.విజయదశమి పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. దుష్ట శిక్షణకు అమ్మవారు మహిషా సుర మర్దిని అవతారం ఎత్తిందని, చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి పర్వదినాన్ని ప్రజలుజరుపుకుంటారన్నారు. అమ్మవారి అనుగ్రహంతో కందుకూరు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.
దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పండుగలను పురస్కరించుకుని కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికీ "మాజీ మంత్రివర్యులు మానుగుంట మహీధర్ రెడ్డి" దసరా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికీ విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు.
కందుకూరు నియోజకవర్గ ప్రజలకు మాజీ శాసనసభ్యులు, కందుకూరు ఇన్‌ఛార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు .చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని అన్నారు.చెడుపై మంచి సాధించిన విజయమే దసరా అని, ప్రజలందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు
రాష్ట్రంలోని ప్రజలందరికీ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన ఒక ప్రకటనలో ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని, జగన్మాత ఆశీస్సులతో అందరూ సిరి సంపదలు,అష్ట ఐశ్వర్యాలతో ఆయు రారోగ్యా లతో, సుఖ: సంతోషాలతో ఉండాలని మంత్రి ఆకాంక్షిం చారు. ఈ విజయదశమి అందరికి ఎనలేని విజయాలు అందించాలని అభిలషించారు.

పోస్టల్ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -గుడ్లూరు: నూతనంగా అమల్లోకి వచ్చిన పోస్టల్ డిపార్ట్మెంట్ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డివిజినల్ పోస్టల్ శాఖ అధికారి సిహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో శుక్రవారం ఏర్పాటు చేసిన సెమినార్లో వివిధ రకాల పథకాల గురించి వివరించారు.
ఈ వినియోగదారుల అవగాహన సదస్సుకి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుడ్లూరు ఎస్సై వెంకట్రావు మాట్లాడుతూ 60 ఏళ్ల దాటిన ప్రతి ఒక్కరూ పోస్టల్ శాఖలో ప్రవేశపెట్టిన బీమా పథకంలో చేరి సద్వినియోగం చేసుకో వాలన్నారు.

ధరలు నియంత్రించేందుకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు: నిత్యావసర సరుకుల ధరలు నియంత్రించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తిన కార్తీక్ తెలిపారు. శుక్రవారం నగరంలోని నవాబ్ పేట రైతు బజారులో వినియోగదారులకు తక్కువ ధరకు వంట నూనెలు అందించే కౌంటర్‌ను రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరా మిరెడ్డితో కలసి జాయింట్ కలెక్టర్ ప్రారంభిం చారు.ఈ సందర్భ ంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదా రులకు నాణ్యమైన బి పి టి రకం బియ్యం, కందిపప్పు, పామాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ తక్కువ ధరకు అందించేందుకు జిల్లా లో 18 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా కందిపప్పు కేజీ రూ.150, బిపిటి రకం స్టీమ్ రైస్ కేజీ రూ.45, రా రైస్ కేజీ రూ.47లతో పాటు నేటి నుండి పామా యిల్ లీటర్ రూ.110, సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటర్ రూ.124లకు విక్రయిస్తున్నామన్నారు. ఒక్కో రేషన్ కార్డు పై 3 లీటర్ల పామోలిన్, ఒక లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ అందించడం జరుగుతుం దన్నారు. అదేవిధంగా టమోటాలను కేజీ రూ.42 ఉల్లి పాయలు కేజీ రూ.32లకు అందిస్తున్నా మన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని ప్రజలను కోరారు.రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పౌర సరఫరాల వ్యవస్థను పటిష్టం చేసి ప్రజలకు నిత్యవసరాలను సరసమైన ధరలకు అందిం చేందుకు ముఖ్య మంత్రి, ఉపముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి సమిష్టిగా కృషి చేస్తున్నారన్నారు. రేషన్ షాపులను పటిష్టం చేసి, బహిరంగ మార్కెట్లో ధరలను నియంత్రిం చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలిపారు. కార్యక్రమంలో డిఎస్ఓ వెంకట రమణ, మార్కెటింగ్ శాఖ ఏడి అనిత, తదితరులు పాల్గొన్నారు.


సరుకులు అందజేస్తున్న దృశ్యం

పారిశుధ్య కార్మికులపై వేధింపులు తగదు

ప్రజాశక్తి-నెల్లూరు
నగర నియోజకవర్గం 54 డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీ సచివాలయంలో పారిశుధ్య కార్మికులపై సెక్రటరీ, మేస్త్రీలు వేధింపులను ఆపాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు నిరసన ధర్నాను చేపట్టారు. శుక్రవారం నగర నియోజకవర్గం జనార్ధన్‌రెడ్డి కాలనీ సెంటర్‌లో సిఐటియు నిరసన ధర్నా కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నగర కార్యదర్శి కత్తి పద్మలు మాట్లాడుతూ 54 డివిజన్ భగత్ సింగ్ కాలనీ పరిధిలో పనిచేస్తున్న కార్మికులపై సచివాలయ సెక్రటరీ సాయి, మేస్త్రీలు కలిసి దుర్భాషలాడడం , పరోక్ష అర్థాలు వచ్చేలా మహిళలతో మాట్లాడడం సరి కాదన్నారు. రాత్రులు మహిళలకు ఫోన్ చేయడం ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. రోజువారీ పారిశుధ్య పనులలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్న కార్మికులు కష్టపడి పనిచేస్తున్నారన్నారు. సెక్రటరీ వైఖరి మహిళలు, కార్మికుల పట్ల చాలా చులకన భావంతో వ్యవహరించడం సరికాదన్నారు. రాజకీయ పలుకుబడితో వచ్చినటువంటి మేస్త్రీలు కావడం వల్ల వారి తీరు కార్మికులకు ఇబ్బంది కలిగిస్తుందన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, యూనియన్ నాయకులు భాగ్యమ్మ,యేసు, దేవదానం, జరీనా, సుజాత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న నాయకులు

స.హ. చట్టాన్ని పటిష్టపరచాలి

- లోక్‌సత్తా నేత మాలకొండారెడ్డి



ప్రజాశక్తి-కావలి

సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి అవినీతిని నియంత్రించాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ప్రజాస్వామ్యంలో అధికారం సామ్య ప్రభుత్వం ప్రజలు, పాలనా సమాచార హక్కు, ప్రజల ప్రాథమిక హక్కు అని, పోరాడి సాధించుకున్నారు. 12-10-2005లో కేంద్ర ప్రభుత్వం ఈ స.హ. చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ చట్టం అమలు చేసి 19ఏళ్ళు అయిందని తెలిపారు. ఈ స.హ. చట్టం ప్రకారం సెక్షన్ 4,1బి ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం దగ్గర 17 అంశాల సమాచారాన్ని అందుబాటులో ఉంచాలన్నారు. అడిగిన సమాచారాన్ని పౌరులకు 30 రోజుల్లో ఇవ్వాలన్నారు. నిర్లక్ష్యం చేసినా.. జాప్యం చేసిన 250 నుండి రూ.25వే వరకు అపరాధ రుసుము వేయొచ్చున్నారు. ఈ చట్టం అమలు జరపడం వల్ల పరిపాలనలో పారదర్శకత్వం ఏర్పడి, అవినీతిని నియంత్రించి, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు. ప్రజలు ప్రజాస్వామిక వాదులు పౌరసంస్థల ప్రజాప్రతినిధులు అధికారులు ఈ చట్టంపై ప్రజలలో అవగాహన కల్పించి పటిష్టంగా అమలు చేయాలని కోరారు.



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న కంచర్ల రామయ్య, ఇతరులు

'ప్రకాశం'లో ఎన్‌సిసి శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్ర 34 బెటాలియన్ ఎన్‌సిసి వారి ఆధ్వర్యంలో దసరా సెలవులు ప్రారంభమైనప్పటి నుండి అక్టోబర్ 6 నుంచి 15 వరకు 600 మందితో ఎన్‌సిసి శిక్షణ శిబిరాలు జరుగుతున్నాయి. శుక్రవారం వారికి ఫైరింగ్, వెపన్ ట్రైనింగ్ పై శిక్షణ, సామాజిక బాధ్యత, సత్ప్రవర్తన, యోగా, ధ్యానం లాంటి వాటితో పాటు రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిభిరాన్ని కంచర్ల రామయ్య సందర్శించి రక్తం ప్రాధాన్యతను ఎన్‌సిసి విద్యార్థులకు వివరించారు. కందుకూరు సిఐ కె.వెంకటేశ్వరరావు ఎన్‌సిసి విద్యార్థులకు సామాజిక బాధ్యత గురించి, సైబర్ నేరాల గురించి, రోడ్డు యాక్సిడెంట్లు గురించి, దేశభక్తులు గురించి విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎన్‌సిసిపై అధికారులు పాల్గొన్నారు. చక్కటి సౌకర్యాలు కల్పించినందుకు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్యతోపాటు యాజమాన్యానికి ఎన్‌సిసి అధికారులు, విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

- రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్రంలోని ప్రజలందరికీ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన ప్రకటనలో ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని, జగన్మాత ఆశీస్సులతో అందరూ సిరి సంపదలు, అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని నిరంతరం పరితపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండి దుష్ట శక్తులపై విజయం సాధించి విజయవంతంగా రాష్ట్రాన్ని పరిపాలించే శక్తియుక్తులు ప్రసాదించాలని, ఈ విజయదశమి అందరికీ ఎనలేని విజయాలు అందించాలని మంత్రి అభిలషించారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : మండల ప్రజలకు ఎంపిపి మూలే పద్మజా వినయ్ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలోని ఆయన అతిథి భవనంలో ఆయన మాట్లాడుతూ ముందుగా మండల ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దుర్గామాత ఆశీస్సులతో చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి పండుగ అని, ఈ విజయదశమి ప్రజల జీవితంలో ఆశ, ధైర్యం, శక్తి నింపాలని ఆయన ఆకాంక్షించారు.




ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని మనసారా కోరుకుంటున్నానన్నారు. చెడుపై మంచి సాధించిన విజయామే విజయదశమి పండుగ అని, ఈ విజయదశమి ప్రజల జీవితంలో ఆశ, ధైర్యం, శక్తి నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-వింజమూరు

వింజమూరులోని శివాలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా శుక్రవారం అమ్మవారు మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చినారు ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు హోమములు నిర్వహించారు. సాయంత్రం అన్నపూర్ణాదేవి మహిషాసుర మర్థినిగా అలంకారంలో భక్తుల దర్శించుకున్నారు. ముందుగా మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో తన సంచాల కాల్చుకుంటూ నెమలి ఆటలు కాటములు ఉదయాన్నే నడుమూరు భక్తులు అంగరంగ వైభవంగా ఆలయానికి తీసుకొచ్చారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేక పూల అలంకరణలతో అలంకరించి పల్లెకి సేవలో గుడిలోని ప్రదర్శనలు నిర్వహించారు. ఉభయ దాతలుగా నడుమూరు భక్తులు నిర్వహించారు. అనంతరం స్వామివారి సన్నిధిలో భక్తులందరికీ ప్రసాదాలను పంచారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా కోలాట భజనలు భక్తి రంజని కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మండలంలోని జొన్నవాడ గ్రామంలో పినాకిని నది తీరాన కొలువుదీరిన శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం 9వ రోజు మహిషాసుర మర్ధినిగా అమ్మవారు కొలువుదీరారు. ఈ సందర్భంగా ఆలయ ఇఒ ఆర్యభూమి శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో అర్చకులు అమ్మవారిని సుగంధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారి దర్శనార్థం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉత్సవానికి ఉభయకర్తలుగా హైదరాబాద్ వాస్తవ్యులు కొండూరు మహీధర్ రెడ్డి - ప్రశాంతి దంపతులు వ్యవహరించారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల కేంద్రం మహాలక్ష్మి అమ్మగుడి సెంటర్లో శరన్నవరాత్రులను పురస్కరించుకొని 9వ రోజు సందర్భంగా శ్రీ దుర్గాదేవికి ఉదయం నుండి రాత్రి వరకు వివిధ రకాల అర్చనలు, పూజలు, అలంకారాలు చేయడంతో అమ్మవారు మహిషాసుని మర్ధిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. విజయదశమి వేడుకల్లో శుక్రవారం పట్నం రాము, లలిత, చెముకుల కృష్ణ చైతన్య, సంగీత, బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, మల్లీశ్వరమ్మ దంపతులు పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి గీతాలు ఆలపించారు. అనంతరం విజయదశమి కమిటీ సభ్యులు భక్తులకు నైవేద్యాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాస్ శర్మ, సుధీర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మద మెక్కిన మహిషాసురుడు అనే రాక్షసుడిని సంహరించిన మహిషాసుర మర్ధినిగా రౌద్రాలంకారంలో పలు ఆలయాలలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. కన్యకా పరమేశ్వరి ఆలయంలో జ్వాలాముఖిగా ఆలయంలో అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో కాశీనాయన ఆశ్రమంలో దుర్గ ఆలయంలో మహిషాసుర మర్ధినిగా అమ్మవారు విశేష పూజలు అందుకున్నారు.

ప్రభుత్వ మద్యం బెల్ట్ షాపుల్లోకి..

- సర్కారు దుకాణాల్లో చీకటి వ్యాపారం
- వారంలో మారనున్న మద్యం పాలసీ
- చేతివాటం ప్రదర్శిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-కందుకూరు



ప్రభుత్వం మద్యం దుకాణాల్లో వినియోగదారులకు విక్రయాలు నామ మాత్రంగా జరుగుతున్నాయి. మద్యం దుకాణాల సిబ్బంది కేవలం 20 శాతం మద్యం మాత్రమే వినియోగదారులకు విక్రయిస్తూ మిగిలిన మద్యం బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు. నియోజకవర్గంలో దాదాపు 19 ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీని మార్పడంతో ఈనెల 16 నుంచి మద్యం అమ్మకాలు ప్రైవేటు వ్యాపారుల చేతుల్లోకి వెళ్తున్నాయి. . ఇప్పుడు ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ప్రయివేటు దుకాణాల్లో ఉద్యోగాలు దొరుకుతాయో లేదో చెప్పలేం. దీంతో మద్యం దుకాణాల సిబ్బంది దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టు కోవాలనే ఆలోచనతో సరుకులో అత్యధిక భాగం బెల్ట్ షాపులకు విక్రయిస్తున్నారు. బెల్ట్ షాపులకి విక్రయించే మద్యానికి సీసాపై రూ. 10 నుంచి రూ. 20 వరకూ అదనంగా సిబ్బందికి లభిస్తుంది. దుకాణాల్లో మద్యం విక్రయిస్తే గరిష్ఠ చిల్లర ధర ప్రకారం సిబ్బంది డబ్బు తీసుకోవాల్సి ఉంటుంది. దాంతో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ ప్రభుత్వ దుకాణాల సిబ్బంది వినియోగదారులకు నామమాత్రంగానే సరుకు విక్రయిస్తూ మిగిలిన మద్యాన్ని బెల్ట్ షాపులకు అమ్ము తున్నారు. బెల్ట్ షాప్ లో వినియోగదారులు కొనుగోలు చేస్తే సీసాపై రూ. 50 అదనంగా చెల్లించుకోవాల్సి వస్తోంది. చీకటి బజారు విక్రయాలు బహిరంగంగా జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు. పోలీసులు మాత్రం బెల్ట్ షాపులపై అనధికారిక దాడులు చేస్తూ మద్యపు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ మద్యం షాపుల్లో పనిచేసే సిబ్బంది ద్వారా కందుకూరు పట్టణానికి చెందిన ఓ అధికార పార్టీ చోటా నాయకుడు చీకటి వ్యాపారంతో భాగస్వామిగా మారి రెండు చేతులతో డబ్బులు సంపాదిస్తున్నట్లు తెలుస్తోంది.

2వేల మొక్కలు నాటేందుకు శ్రీకారం



ప్రజాశక్తి-కావలి : పట్టణంలో ఉన్న సంయుక్త సేవాసంస్థ ద్వారా సభ్యులు 2వేల మొక్కలు నాటేందుకు శుక్రవారం శ్రీకారం చుట్టింది. మొదటి విడతగా శుక్రవారం సంయుక్త సేవాసంస్థ సభ్యుల సహకారంతో కావలి పట్టణం బాపూజీ నగర్‌లోని కమ్యూనిటీ సెంటర్‌లో 14 మొక్కలు నాటి ప్రారంభించారు. కార్యక్రమంలో సంయుక్త సేవాసంస్థ గౌరవ సభ్యులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బుర్రా.రఘుకుమార్ రెడ్డి, విశ్రాంత లెక్చరర్ ఎం వి ఎస్ ప్రసాద రావు, శ్రీ మేధ జూనియర్ కళాశాల డైరెక్టర్ పి జానకిరామ్, బిసి బి హెచ్ సెంటర్ 2 కావలి వార్డెన్ బి.కె.చలపతిరావు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రుద్రకోట ప్రధానోపాధ్యాయులు పాశం శ్రీనివాసులు, జి సుబ్బరామిరెడ్డి, వి ఎస్ రెడ్డి, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుర్రా.రఘు కుమార్ రెడ్డి, ఎం వి ఎస్ ప్రసాద రావు మాట్లాడుతూ గతంలో సంయుక్త సేవాసంస్థ ద్వారా 1600 మొక్కలు పైగా నాటినట్లు తెలిపారు. ఇప్పుడు మరో 2వేల మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం సంయుక్త సేవాసంస్థ ద్వారా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని, దానికి దాతల నుంచి మొక్కల రూపంలో సహాయం కోరుతూ ఉన్నామని తెలిపారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత సంయుక్త సేవాసంస్థ తీసుకుంటుందని తెలిపారు. నేడు కమ్యూనిటీ సెంటర్‌లో బెంకాయ, కొండ ఉసిరి, తీపి ఉసిరి, బత్తాయి, నిమ్మ, కమలా, చింతచెట్లను నాటినట్లు తెలిపారు. ఈ కమ్యూనిటీ సెంటర్‌లో గతంలో నాటిన మొక్కలు పెరిగి పెద్దవై కొన్ని మొక్కలకు కాయలు కాయడం మొదలు పెట్టాయన్నారు.



మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

జెడ్‌పిటిసికి మేకపాటి పరామర్శ

ప్రజాశక్తి-వింజమూరు

ఇటీవల అనారోగ్య కారణాలతో శాస్త్ర చికిత్స చేయించుకున్న వింజమూరు జెడ్‌పిటిసి గణపం బాలకృష్ణారెడ్డిని ఉదయగిరి వైఎస్‌ఆర్సిపి ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి గణపం ఇంటికి వెళ్లి తన ఆరోగ్యం విషయం గురించి అడిగి తెలుసుకున్నారు. వారితోపాటే మరికొందరు వైసిపి నాయకులకు కూడా వారి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మేకపాటి రాజగోపాల్ రెడ్డి, కలిగిరి జెడ్‌పిటిసి పాలూరు మాల్యాద్రి రెడ్డి, రవీంద్ర, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

'పల్లా'ను కలిసిన చెంచలబాబు

ప్రజాశక్తి-ఉదయగిరి



టిడిపి రాష్ట్ర అధ్యక్షులు శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ యాదవ్‌ను టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్‌పి మాజీ చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో దసరా సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నియోజవర్గ ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై వారు చర్చించి పల్లా శ్రీనివాస్ ఏర్పాటు చేసిన తేనీటి విందులో చెంచలబాబు యాదవ్ పాల్గొన్నారు. నియోజవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపి జరుగు పండుగను ప్రజలు అందరూ సంతోషంగా ఆయూరారోగ్యాలతో జరుపుకోవాలని చెంచలబాబు యాదవ్ ఆకాంక్షించారు.



బిందెలను అందజేస్తున్న దొడ్ల అంజయ్య

బిందెలు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు గ్రామపంచాయతీలో ఉన్న బోగోలు సహకార పాల సొసైటీ కేంద్రంలో పాల సొసైటీ కేంద్రం ప్రెసిడెంట్ దొడ్ల అంజయ్య యాదవ్ పాల సొసైటీ కేంద్రానికి వచ్చే మహిళలకు దసరా పండుగ సందర్భంగా శుక్రవారం స్టీల్ బిందెలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాల సహకార సంఘాన్ని1966 సంవత్సరంలో ఎన్నబత్తిన బలరామయ్య, పేరిశెట్టి కొండయ్య, మాదినేని వీరయ్య పాల సొసైటీని కేంద్రాన్ని స్థాపించి బోగోలు గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన పాలను అందించారని దసరా పండుగ సందర్భంగా మహిళలకు స్టీల్ బిందెను అందించమని తెలిపారు. కార్యక్రమంలో బోగోలు పంచాయతీ మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక దిగ్గజం రతన్‌టాటా

ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన జెవివి, యుటిఎఫ్, సిఐటియు, వ్య.కా.సం. నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

భారతదేశ పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మంచి నడవడిక, అంకిత భావం, పోటీతత్వం, ధైర్యం వంటి లక్షణాలు రతన్ టాటాలో పుష్కలంగా ఉన్నాయని పలువురు కొనియాడారు. శుక్రవారం రతన్ టాటా సంస్మరణ సభ జనవిజ్ఞాన వేదిక ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభ యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో రతన్ టాటా చిత్రపటానికి ఆత్మకూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్.సంధాని జనవిజ్ఞాన వేదిక కళాకారుడు కె సి కృష్ణయ్య ఇరువురు పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి కార్యక్రమానికి విచ్చేసిన సభ్యులందరూ ఒక నిమిషం మౌనం వహించి రతన్ టాటాతో పాటు ఇటీవల మరణించిన ఆత్మకూరు నివాసిచెర్లో సుబ్బరామి రెడ్డికి శ్రద్ధాంజలి ఘటించారు. తదుపరి గాంధీ జనసంఘం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా పని చేస్తున్న వెంకట్ రెడ్డి సీస పద్యము, తన కవిత్వంతో రతన్ టాటా జీవితంలో జరిగిన అనేక సంఘటనలను కవిత రూపంలో తెలియజేశారు. భారతదేశానికి మణి కిరీటం లాంటివాడని తన జీవితం ఆదర్శానికి ఆచరణకు నిలువెత్తు నిదర్శనమని, ఎప్పుడూ అవినీతిగా సంపదను సృష్టించలేదని, తాను ప్రారంభించిన అభివృద్ధి పరిచిన అనేక



మాట్లాడుతున్న నాయకులు

పరిశ్రమలు ఈరోజు ప్రపంచవ్యాప్తంగా వంద దేశాలలో ఉన్నాయని తెలిపారు. వాటిలో లక్షల మంది ఉద్యోగస్తులు విధులు నిర్వహిస్తున్నారని వారందరికీ సంతృప్తికరమైన జీవితాలు జీతాలు ఉండే విధంగా ఆయన కృషి చేశారన్నారు. దేశభక్తిలో ఎవ్వరికీ తీసిపోని వ్యక్తిత్వం అయినదని భారత దేశ మౌలిక సంపదను పెంచడంలో నిరుద్యోగిత తొలగించడంలో టాటా కంపెనీలా ఇతర కంపెనీలు భారతదేశ యువతకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉందని తన సంపదలో 65శాతం దానధర్మాలకు త్యజిస్తూ విద్య వైద్యం ఆరోగ్యం పారిశుధ్యం పర్యావరణం సాంకేతిక రంగాల గురించి వాటిలో చర్చించి వాటికి ట్రస్ట్ ఏర్పాటు చేసి వాటిని విజయవంతంగా ప్రజలకు చేరువు చేసిన ఘనత అతనిదని తెలియజేశారు. అలాగే ఆయన అతి సాధారణమైన జీవితాన్ని గడిపారని జంతువులపై అమితమైన ప్రేమని కలిగి ఉండే వారిని వారి జీవితంలో అనేక ఆటుపోట్లను అవమానాలను చవి చూశారని ఆయనకు భారత్ భారతరత్న అవార్డు ఇచ్చి ప్రభుత్వం ఆయనను సత్కరించాలని జనవిజ్ఞాన వేదిక తీర్మానం చేసిందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు రెడ్‌క్రాస్ జనరల్ సెక్రెటరీ సాదిక్ హుస్సేన్, ఆజాజ్ ఫిజిక్స్ ఉపాధ్యాయుడు, సిఐటియు నాయకులు కొండమూరి హజరత్, పెంచలరావు, జన విజ్ఞాన వేదిక మండల కార్యదర్శి సుంకు మురళి, జెవివి జిల్లా ఉపాధ్యక్షుడు హరికృష్ణ, యుటిఎఫ్ సీనియర్ నాయకుడు శివ, చిలకమర్రి జెడ్‌పిహెచ్‌ఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు సురేష్, చిన్నయ్య, మహేష్, మస్తాన్, ప్రజా కళాకారుడు గద్దర్ బాబు, జెవివి సీనియర్ నాయకుడు కేసీ కృష్ణయ్య, యుటిఎఫ్ సీనియర్ నాయకులు సాత్విక్, సుధాకర్, కాలేషా, ఖాజా హుస్సేన్, లైబ్రేరియన్ శ్రీనివాసరాజు, వృకాసం నాయకులు కృష్ణ మోహన్, తదితరులు పాల్గొని రతన్ టాటాకు ఘనమైన నివాళులర్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వీరందరికీ జెవివి నాయకులు హరికృష్ణ కృతజ్ఞతలు తెలియ జేయడంతో ఈ కార్యక్రమం ముగిసినది.

ఎపిలోనూ తనిఖీలు నిర్వహించాలి

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న సిహెచ్ శారద

తెలంగాణా రాష్ట్రంలో లాగా, ఎపిలో కూడా వార్షిక పానెల్ ఇన్‌స్పెక్షన్లు, ఆకస్మిక తనిఖీలు చేసి ఉపాధ్యాయుల్లో ఉత్సాహం, ఉత్తేజాలను కలిగించాలని విశ్రాంత ప్రధానోపాధ్యా యురాలు, సామాజిక మహిళా కార్యకర్త చాకలకొండ శారద ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఇటీవల తెలంగాణా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద ఇటీవల వరుసవెంట శ్రీచైతన్య, నారాయణ కాలేజీలను, వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించడమే గాక, క్లాస్ రూములు, బాత్రూములు తనిఖీలు చేయడం, అవకతవకలపై యాజమాన్యాన్ని, ప్రిన్సిపాల్, హాస్టల్ వార్డెన్, టీచింగ్ - నాన్ టీచింగ్ సిబ్బందిని నిలదీసి ప్రశ్నించి, హెచ్చరించడం ఎంతో అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గత ప్రభుత్వ కాలంలోనూ, నేటి ప్రభుత్వ హయాంలోనూ ఇలాంటి ఆకస్మిక సందర్శన చేసిన దాఖలాలు లేవన్నారు. అందుకే రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాలయాల్లో విశృంఖలత్వం పెరగిందన్నారు. బట్టీ పట్టించి, రాసిందే రాయించి, పిల్లల మెదళ్లను చెక్కేస్తున్నారన్నారు. వారిచ్చే పనిష్మెంట్లను తట్టుకోలేక ఆత్మహత్యలకు విద్యార్థులు పాల్పడుతూ తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిస్తున్న దుర్ఘటనలు వెలుగులోకి రానివి ఎన్నెన్నో ఉన్నాయన్నారు. వారి బహుళ అంతస్తుల భవనాలలోని మెట్లు ఎక్కలేక ఎన్నెన్ని బాధలో బయటకు చెప్పుకోలేక సతమతం అవుతున్నారన్నారు. ఉన్నత పాఠశాలల్లో గత రెండు దశాబ్దాల క్రితం ఖచ్చితంగా 'వార్షికపానెల్ ఇన్‌స్పెక్షన్లు, ఆకస్మిక తనిఖీలు ఉపాధ్యాయుల్లో ఉత్సాహం, ఉత్తేజం పోటీతత్వం వృద్ధి చెందేవన్నారు. ఇప్పుడు నిస్తేజంలో ఉన్నార న్నారు. ఉపాధ్యాయుల పాఠ్యాంశ బోధనను, టీచింగ్ నోట్స్‌లను, డైరీలను, కార్యాలయ సిబ్బంది నిర్వహించే రికార్డులను విద్యాశాఖాధి కారులు తనిఖీ చేసే వారన్నారు. ప్రస్తుతం "అటువంటి తనిఖీలు, సందర్శనలు లేనేలేవ న్నారు. ఇదెంతో విచారకర మన్నారు. ప్రస్తుతం లక్ష రూపాయల్లో వేతనాలు వస్తున్నాయని, పని తీరులోని చిత్తశుద్ధి, అంకిత భావం వ్యక్తిత్వాన్ని బట్టి మాత్రమే మిగిలి పోయిందన్నారు. కాబట్టి తెలంగాణా రాష్ట్రంలో లాగా ఆంధ్రాలో కూడా వార్షిక ప్యానెల్ ఇన్‌స్పెక్షన్లు, ఆకస్మిక తనిఖీలు తప్పనిసరి చేయడంపై తక్షణం రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులకు ఆదేశాలివ్వాలన్నారు. విద్యాశాఖ ప్రక్షాళన జరగాలన్నారు.



సతీష్ నాయుడు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

కాండ్ర సతీష్‌నాయుడుకు సన్మానం

ప్రజాశక్తి బిట్రగుంట

బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో ప్రముఖ సంఘ సేవకులు కాండ్ర సతీష్ నాయుడు - సతీమణి తేజశ్వ దంపతులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. తిరుపతి నుండి కావలి వెళుతూ దసరా పండుగ సందర్భంగా ఆదరణ కేంద్రంలోని పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు మాట్లాడుతూ సతీష్ నాయుడు ఆదరణ కేంద్రం శాశ్వత దాత అని, ప్రతినెలా క్రమం తప్పకుండా ఆదరణ కేంద్రంలో అనాథల ఆకలి తీరుస్తున్నారని, వారి సేవలు అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో వ్యవస్థాపకరాలు, ఎస్‌వి పాలెం మాజీ సర్పంచ్ కట్టిపల్లి భవాని, అతని కేంద్రంలోని వారు, తదితరులు పాల్గొన్నారు.

317 దరఖాస్తులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాలు, ఒక మున్సిపాలిటీలో 13 మద్యం దుకాణాల ఏర్పాటుకు 317 దరఖాస్తులు అందాయి. అత్యధికంగా కలువాయి మండలంలో ఒక దుకాణానికి 36 దరఖాస్తులు వచ్చాయి. మున్సిపల్ పరిధిలో 4 దుకాణాలకు 88 దరఖాస్తులు, రూరల్ పరిధిలో రెండు దుకాణాలకు 20, ఎఎస్‌పేటలో రెండు దుకాణాలకు 60, కలువాయిలో రెండు దుకాణాలకు 68, అనంతసాగరం మండలంలో మూడు దుకాణాలకు 81 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. 14వ తేదీ లాటరీ అనంతరం 16వ తేది నుంచి కొత్తగా లైసెన్సులు పొందిన వారు దుకాణాలు ఏర్పాటు చేసుకోవచ్చని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. మొత్తం 317 దరఖాస్తుల ద్వారా రూ.6,34,00,000లు ప్రభుత్వానికి ఆదాయం లభించింది.

10 కేజీల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి-కోవూరు



వివరాలు తెలియజేస్తున్న పోలీసులు

10కేజీల గంజాయిని పోలీసులు పట్టుకున్న ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. కోవూరు సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ రంగనాథ్ గౌడ్ మాట్లాడారు. కోవూరు జాతీయరహదరి సమీపంలో నందలగుంట వద్ద కొందరు యువకులు గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం రావడంతో ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. నెల్లూరు రూరల్ మండలం, నారాయణరెడ్డి పేట రామాలయం వీధికి చెందిన చీమకుర్తి సుజిత్, కోవూరు టౌన్ నాగలకట్టకు చెందిన పసుపులేటి రవి లను అదుపులోకి తీసుకొన్నామన్నారు. ఆ సమయంలో వారివద్ద ఒక కేజీ గంజాయిని స్వాధీనం చేసుకొన్నామని తెలిపారు. అక్కడ నుంచి గంజాయి ఎక్కడనుంచి వస్తుందని విచారించగా కోవూరుకు సమీపంలో నందలగుంటలోని కాలనీలో మరో ఇద్దరు ఉన్నారని గుర్తించామన్నారు. వారిలో నెల్లూరు రూరల్ మండలం నారాయణరెడ్డి పేట, రామాలయం వీధికి చెందిన చుక్కల శంకర్ నారాయణ నెల్లూరు రూరల్ మండలం నారాయణరెడ్డి పేట సత్యసాయి స్కూలు వద్ద నివాసముంటున్న వారు ఉండటంతో వారిని కూడా అదుపులోకి తీసుకొన్నామన్నారు. వేరిదగ్గర మరో 9 కేజీల గంజాయి దొరికిందని తెలిపారు. మొత్తం వారి వద్ద 10 కేజీల గంజాయిని సీజ్ చేశామన్నారు. అంతేకాక వారి వద్ద ఉన్నా స్కూటీని కూడా సీజ్ చేసినట్లు తెలిపారు. మొత్తం గంజాయి విలువ రూ.22.50 లక్షలు ఉంటుందని తెలిపారు. ఒరిస్సా నుంచి నేరుగా నెల్లూరుకు చేరుకొని అక్కడనుంచి పలు ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే మోఫిద్, శంకరనారాయణ బల్క్‌గా 10 20 కేజీలను కొనుగోలు చేస్తారన్నారు. వారి వద్ద నుంచి సుజిత్ రవి చిన్న ప్యాకెట్‌లుగా తయారు చేసి బయట ఒక్కొక్కటి మూడు నుంచి నాలుగు వందలుగా అమ్ముకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే కోవూరు పరిసర ప్రాంతాలలో అమ్ముతుంటేనే పోలీసులకు చిక్కారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు విలాసవంతమైన వాటికి బానిసగా మారి గంజాయి దొంగతనాలకు అలవాటు పడి యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా జైలు పాలవుతున్నారని తెలిపారు. తల్లితండ్రులు కూడా పిల్లలు ఎక్కడకి పోతున్నారు.. వారు ఎవరితో స్నేహం చేస్తున్నారో.. తెలుసుకోవాలన్నారు. గంజాయిని పట్టుకొనేందుకు కృషి చేసిన సిబ్బందిని, సిఐ, ఎస్ఐలను ఆయన అభిందించారు.



దుస్తులు అందజేస్తున్న దృశ్యం

దుస్తులు అందజేత

ప్రజాశక్తి-కావలి

విజయదశమి పండుగ సందర్భంగా కావలి ఆర్‌టిసి బస్టాండ్‌లో పనిచేస్తున్న పొరుగు సేవల సిబ్బందికి డిపో మేనేజర్ నూతన వస్త్రాలను వితరణ చేశారు. డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్ తమ సొంత నిధులతో బస్టాండ్‌లో పొరుగు సేవల పారిశుధ్య కార్మికులు, ఇతర కార్యాలయ సిబ్బంది 15 మందికి నూతన వస్త్రాలను అందజేశారు. పాతవూరు అయ్యప్ప దేవాలయం నిర్వహణ కమిటీ బాధ్యులు, విశ్రాంత ఎల్‌ఐసి అధికారి రవీంద్రనాథ్ చేతులమీదుగా ఈ వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డి.ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ ఇతర ఉద్యోగుల లాగే పొరుగు సేవలు సిబ్బంది దసరా పండుగ సంతోషంగా జరుపుకోవాలని చిరుకానుక అందజేశామని తెలిపారు.



కరెంట్ షాక్‌తో మృతి చెందిన గేదె

విద్యుత్‌షాక్‌తో గేదె మృతి

ప్రజాశక్తి-వరికుంటపాడు


మండలంలోని దక్కునూరు జగనన్న లేఅవుట్ సమీపంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫారం వద్ద విద్యుత్‌షాక్ తగిలి గేదె మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దేవరపు చిన్న వెంకయ్యకు చెందిన గేదె ప్రమాదవశాత్తు మేతకు అటుగా వెళ్లి విద్యుత్ ఘాతానికి చనిపోయింది. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ.80వేల వరకు ఉంటుందని బాధిత రైతు తెలిపారు.



కాటంరెడ్డి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో విజయదశమి వేడుకలో భాగంగా మాజీ ఎంఎల్ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి దుర్గమ్మ సన్నిధిలో చేరుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా వేడుకలు ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని కోరుతూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉప ఎంపిపి ఆవుల శ్రీనివాసులు, గ్రామ కాపులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐకు సన్మానం



ప్రజాశక్తి-మర్రిపాడు : పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాస్‌రావును శుక్రవారం టిడిపి యువ నాయకులు ముప్పాళ్ల వెంకట్ చౌదరి మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. వారివెంట చెన్నకృష్ణారెడ్డి, ప్రసాద్, నరేష్, బాలయ్య, వినీత్, నగేష్ ఉన్నారు.